# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# పట్వారీ వ్యవస్థ వద్దు ధరణి ముద్దు

- నోట్లో మట్టి కొట్టేందుకు ప్రణాళిక
- హస్తం పార్టీ నేతలను తరిమి కొడుతామంటూ రైతన్నల హెచ్చరిక
- ధరణిని రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ నేతల అక్కసు



## రైతులు ఆగమైతరు..

కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణిని బంద్‌పెడ్తమని చెబుతున్న రు. ధరణిని బంద్‌పెడితే రైతులు ఆగమే. రెవెన్యూ ఆఫీసులకు పోయి పని చేసుకోవాలంటే కష్టాలు పడాల్సి వస్తది. ఇప్పుడు ధరణితో స్లాట్ బుక్ చేసుకుంటే ఎవరికీ నయాపైస ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ చేస్తున్నరు. రికార్డులన్నీ నిమిషాల్లోనే మారిపోతున్నయ్. కాంగ్రెస్ పార్టీ ధరణిని రద్దు చేసి పాత పద్ధతి తీసుకొస్తమంటుంది. భూములకు పెరిగిన ధరలతో మునుపటి పద్ధతి ఉంటే భూముల రికార్డులు తారుమారయ్యే అవకాశం ఉంటది. భూ సమస్యలు తలెత్తుతయ్. తెలంగాణ సర్కారు తెచ్చిన ధరణితో తమ భూములకు భద్రత కలిగింది. ధరణితో రైతులకు మేలు జరిగిందన్న విషయం కాంగ్రెస్ నాయకులు గమనించాలి. ధరణి వచ్చినంక వేలిముద్ర వేస్తే తప్ప భూ రికార్డులు మారుతలేవు. పాసుపుస్తకాల్లో డిజిటల్ ప్రింట్ రావడంతో తిప్పలు తప్పాయి. ధరణితో చింత లేకుండా ఉన్నం.

**- వీరశేఖర్, రైతు, అయిజ, జోగుళాంబ గద్వాల**

## ఇది మూర్ఖపు చర్య..



తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి యాప్ వల్ల వీఆర్వోల పెత్తనం తొలగిపోయింది. గతంలో వీరం తా డబ్బులిస్తే ఒకరి పొలాలను ఇంకొకరి పేరు మీద రాయించేవారు. సర్వే నెంబర్ల ను తారు మారు చేసి రైతులను ఇబ్బంది పెట్టేవారు. ధరణి రావడం, వీఆర్వోలను తీసేయడంతో మాకు చాలా బాధలు తీరాయి. ధరణితో పొలం రిజిస్ట్రేషన్లు ఇబ్బందులు లేకుండా క్రమ పద్ధతిలో జరు గుతున్నాయి. ఈ యాప్ వల్ల సర్వే నంబర్లు తారుమారయ్యే అవకాశం లేదు. భూ ములకు పూర్తి భద్రత కలిగింది. ధరణి యాప్‌ను కొంతమంది తీసివేస్తామనే ది మూర్ఖపుచర్య.

**- కృష్ణారెడ్డి, రైతు, ఎర్రవల్లి**

## మా భూములు బడాబాబుల చేతుల్లోకి పోతయ్..



భూమి విలువ దుక్కి దున్ని, పంట పండించి, చెమటోడ్చిన రైతుకే తెలుస్తది. భూమి అంటే అండదండగా ఉండే తండ్రి.. కడుపు నిండా అన్నం పెట్టే తల్లివం టిది. కాంగ్రెస్ హయాంలో చెరువు కింది భూములను కాంగ్రెస్ నాయకులు దొంగతనంగా వారి పేర్ల మీద మార్చుకుని లక్షల రూపాయలు ముంపు భూములు గా చూపి పైసలెత్తుకున్నరు. అందులో వేరే వాళ్ల పేరు మీద ఉన్న భూముల ను కూడా తమ పేర ఎక్కించుకుని నష్టపరిహారం తిన్నరు. అప్పుడే ధరణి ఉండింటే వాళ్ల కథలు నడిచేవి కావు. కేసీఆర్ కూడా రైతుబిడ్డ కాబట్టే ధరణిని తీసుకొచ్చి మా లాంటి పేద రైతులకు భూమిపై భరోసా ఉండేలా చేసిండు. పూర్వం పల్లెల్లో కొంత భూమిని బిచ్చగాళ్లు, సంచార జాతులోళ్లకు ఇచ్చేవాళ్లు. వాళ్లు ఒక్కోసారి ఊరు వదిలి పోతే మళ్లీ రానిక్కె ఐదేండ్లు అట్లా పట్టేది. వారి భూమి వేరేవాళ్లు తీసుకోకుండా ఊ రి పెద్దలు పెద్ద బండరాయి మీద వారి పేరు చెక్కించి వారికి కేటాయించిన పొలాల సరిహద్దుల్లో ఉంచెటోళ్లు. అట్లా రైతు భూమిని ఎవ్వడన్నా కొంచెం గెట్లు జరిపి అక్రమించుకోవచ్చేమో కానీ.. కంప్యూటర్లో రికార్డయిన సెంటు భూమిని కూడా రై తు ప్రమేయం లేకుండా ఎక్కించుకోలేడు. అదే కేసీఆర్ రైతులకిచ్చిన పెద్ద వరం. ధరణిని తీసేయాలని కబ్జాల కాంగ్రెస్ నాయకుడు, మూటల దొంగ రేవంత్ అంటుం డు. వాణ్ణి గాన గెలిపిస్తే కచ్చితంగా మా భూములు బడాబాబుల ఖాతాల్లో చేరుత యి. ధరణిని తీసేసే ఓటుకు నోటు దొంగ నాయకుడి ప్రభుత్వం కంటే రైతులను కంటికి రెప్పలా చూసుకున్న కేసీఆర్ సార్ ఉంటేనే మా భూమి మాకుంటది. మా రైతుబంధు మా అకౌంట్ల ఉంటది. మా పంటల పైసలు మా చేతికందుతవి. రైతులకు కారు పార్టీ, కేసీఆర్ తప్పా మరొకరు వద్దే వద్దబ్బా..

**-రవి, రైతు, ధరూర్**

## ధరణి తీసేస్తే మళ్లీ దరిద్రమే..



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తమని చెబుతున్నరు. ఇదిగాన పోతే రైతులకు దరిద్రం దాపురిస్తది. పట్వారీ వ్యవస్థను తీసుకొచ్చి పాత రెవిన్యూ పద్ధతిని తీసుకొస్తమని కాంగ్రెసోళ్లు అంటున్నరు. కౌల్దార్ చట్టం తీసుకొచ్చి పట్టాదారుతోపాటు కౌలుదారుకు కూడా హక్కులు కల్పిస్తమం టున్నరు. ఆ పాత పద్ధతులే అప్పట్లో రైతులను నిండగా ముంచినయి. గిప్పుడు మళ్లీ అదే పద్ధతి వస్తే భూములు పట్టాదారు చేతుల్లో ఉండవు. కౌలుదారు చేతుల్లో ఉంటయి. గీ ఇబ్బందిని సీఎం కేసీఆర్ సార్ తీసెస్తే గిప్పుడు కాంగ్రెసోళ్లు పెడతమంటున్నరు. కాంగ్రెస్‌కు రైతులను నట్టేటా ముంచేది తప్పా ఇంకేమీ తెల్వద్. భూముల భద్రానికి ధరణి మాత్రమే కరెక్ట్.

**- కావలి నర్సింహులు, రైతు, గట్టు**

## పైరవీకారుల బెడద తప్పింది



కాంగ్రెస్ హయాంలో రైతు సబ్‌రిజిస్ట్రార్ కా ర్యాల యానికి వెళ్లి పొలాన్ని తన పేర లేదా తన కుటుం బసభ్యుల పేర రిజిస్ట్రేషన్ చేయించడానికి మధ్యవర్తి త్వం అవసరం అయ్యేది. దీంతో వారికి అధిక ఖర్చులు, శ్రమ ఉండేది. కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రవేశపెట్టిన తరువాత రిజిస్ట్రేషన్ల ప్రకి య వేగంగా, పారదర్శకం గా నిమిషాల వ్యవధిలో జరు గుతున్నది. ఈ పోర్టల్‌తో తమ పేరున ఉన్న భూముల వివరాలను సెల్ ఫోన్‌లలో చూసు కోవచ్చు. నా పేరు భరత్ బాబు. మాది తనగల గ్రామం. గతంలో మాతాత చంద్రన్న పేరున ఉన్న భూమిని మా నా న్న, చిన్నాన్న వారి పేరున మార్చుకోవడానికి గద్వాల, అలంపూర్ రిజిస్ట్రేష న్ కార్యాల యాలకు బాడుగ వాహనాలు తీసుకొని రెవెన్యూ అధి కారులు, సిబ్బందికి మామూళ్లు ఇస్తే కూడా పాసుపుస్తకాలు రావడానికి నెలల సమ యం పట్టింది. ధరణి వచ్చాక మా నాన్న, చిన్నాన్నకు మూడెకరాల పొలాన్ని గిఫ్ట్ డీడ్ చేస్తే పైరవీకారుల అవసరం లేకుండా ఒక్కరోజు ముందు స్లాట్ బుక్ చేసుకున్నాం. మరుసటి రోజు తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే గంటలో రిజిస్ట్రేషన్ అయిపోయింది. పదిరోజుల్లో ఒరిజినల్ పాసుపుస్తకాలు నేరుగా ఇంటికొచ్చాయి. కాంగ్రెస్ పాలనలో మాలాంటి ఎంతో మంది రైతులు నానా అవస్థలు పడ్డారు. భూ తగాతాదాలతో కోర్టులు, లాయర్లు, పోలీసుల చుట్టూ తిరిగి ఉన్న ఆస్తులు అమ్ముకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈరోజు విదేశాల్లో ఉన్న వారు కూడా సెల్‌ఫోన్‌లో వారి భూముల వివరాలు చెక్ చేసుకుంటున్నారు. నేడు కేసీఆర్ పాలన లో సంతోషంగా వున్నారు.

**-భరత్‌బాబు, తనగల గ్రామం**

## మళ్లీ భూములు అమ్ముకోవాల్సిందే..



సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి వల్ల రైతులకు రామరాజ్యం కలిగింది. గతంలో రైతులు పల్లెల్లో వ్యవసాయ భూములు కొనాలంటే దళారీతో వ్యవహారం నడిచేది. గ్రామంలో అతడు చెప్పిందే వేదం. దీంతో రిజిస్ట్రేషన్లు పట్టణాల్లో చేయించుకునే వారు. అప్పుడు భూములు కొన్న వారికి ఎంతో నష్టం కలిగేది. తెలంగాణ ప్రభు త్వం వచ్చిన తర్వాత మండలకేంద్రంలోనే భూములు రిజిస్ట్రేషన్ చేస్తుండడంతో పాటు దళారీల బెడద పోయింది. నేరుగా తాసీల్దార్ వద్దకు పోయి రిజిస్ట్రేషన్ చేయించు వచ్చు. సాయంత్రంలోగా భూమిని మన పేరుపై ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. నెలలోగా మన ఇంటికి పాసుబుక్కు వస్తుంది. ఇంత మంచి పథకాన్ని కాంగ్రెస్ వారు తీసివేస్తామంటే మళ్లీ దౌర్జ్యన్యాలు తప్పవు. కాంగ్రెస్ పార్టీ వారు చేసే పనులకు రైతులు మళ్లీ భూములను అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఎల్లప్పుడూ రైతుల మేలు కోరే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది.

**- ప్రభాకర్‌రెడ్డి, రైతు, గార్లపాడు**

## ధరణి రద్దయితే మళ్లీ దళారులొస్తరు..



ఒక్క రోజులోనే భూమి రిజిస్ట్రేష న్ చేస్తూ రైతుల కు దన్నుగా నిలిచిన ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారులొస్తరు. భూ రికార్డుల్లో మళ్లీ పూర్వ వివరాలు పెట్టి ధరణిని రద్దు చేస్తామని చెబుతున్న కాంగ్రెస్‌కు గెఖులమే బుద్ధి చెబుతాం. దీన్ని రద్దు చేస్తే భూమి రిజిస్ట్రేషన్లలో చాలా అవకతవకలు జరుగుతయి. మళ్లీ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. రిజిస్ట్రేషన్ కావాలంటే రెండు, మూడు నెలలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాలి. తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న ధరణిని కొనసాగించాలని రైతులు కోరుతున్నారు. ధరణి వచ్చినప్పటి నుంచి భూముల రక్షణ విషయంలో నిశ్చింతగా ఉన్నాం. ఇదివరకు పహాణిల్లో వీఆర్వోలు ఇష్టమొచ్చినట్లు పేర్లు మార్చేవారు. దీంతో ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోయేవాళ్లం. అప్పట్లో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మళ్లీ వీఆర్వో, ఆర్ఐల చుట్టూ నెలల కొద్ది తిరిగేది. గిప్పుడు గా బాధల్లేవ్. రిజిస్ట్రేషన్ కాగానే భూమిని పాస్‌పుస్తకాల్లో ఎక్కిస్తున్నారు. వేలిముద్ర వేస్తే తప్ప రికార్డులు మారవు. రైతుల మేలు కోసం ఇంత మంచి ధరణి పోర్టల్‌ను సీఎం కేసీఆర్ తీసుకొస్తే దాన్ని తీసేస్తమని కాంగ్రెసోళ్లు అనడం సరికాదు. పొరపాటున అలా జరిగితే మాకు మళ్లీ ఇబ్బందులు తప్పవు. కాబట్టి రైతులందరూ ఆలోచన చేసి ఓటు వేయాలి.

**- ఈశ్వరప్ప, రైతు, వెంకటాపురం**